క్లుప్తంగా

పీడీఎస్ బియ్యం కొంటే పీడీ యాక్ట్



తరిగొప్పుల: పీడీఎస్ బియ్యం విక్రయించిన, కొనుగోలు చేసినా పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని సివిల్ సప్లయీ తహసీల్దార్ రోజా రాణి హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పలు రేషన్ షాపులను ఆమె తనిఖీ చేశా రు. అలాగే బేడబుడగ జంగాల కాలనీలోని పలు స్క్రాప్ దుకాణాలు, ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.

ఎల్‌ఓసీ అందజేత



నర్మెట: మండలంలోని అమ్మాపూర్‌కు చెందిన ఇర్రి అజిత్ రెడ్డి గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. పరిస్థితి తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ విషయాన్ని దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించిన రూ. 2.50 లక్షల సీఎంఆర్‌ఎఫ్ (ఎల్‌ఓసి) పత్రాన్ని శుక్రవారం ఆయన గ్రామానికి చేరుకుని బాధితుడికి అందజేశారు. ఈసందర్భంగా మంత్రి సురేఖకు, కిరణ్ కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, బొడిగం ఉదయ్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



జనగామ: మాజీ మంత్రి పొన్నాల అరుణాదేవి -లక్ష్మయ్య పెళ్లిరోజును పురస్కరించుకుని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పేషెంట్లకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండీ.మాజీద్, సౌడ మహేష్, ఎండీ.ఫయాజ్ సుల్తాన్, గోవింద్‌రెడ్డి, మదూరి రాజు, కొలనుపాక శివరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ తుంగ సతీష్ పాల్గొన్నారు.

పరామర్శ



తరిగొప్పుల: మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ తండ్రి పోషయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందా డు. టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, సీఎం పీఆర్‌ఓ అయోధ్యరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి పోషయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు, అనూప్ పరామర్శించారు.

ఇందిరమ్మ ఇళ్లకు పట్టాలివ్వాలి



జనగామ రూరల్: పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు పట్టాలివ్వాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పట్టణంలో రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో పేద ప్రజలు ఉన్నారని వారందరికీ ప్రభుత్వ ఇచ్చి హామీ ప్రకారం ఇంటి స్థలాలు ఇచ్చి వాటి నిర్మాణాలకు రూ.5 లక్షలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపి, విజేందర్, లింగం, లలిత, రజిత,జయ, రమాదేవి, సుధాకర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ హోంమంత్రిని కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీని యోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర కేంద్ర మాజీ హోంమంత్రి, మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్‌షిండేను ఢిల్లీలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా సీడబ్ల్యూసీ మెంబర్, సోలా పూర్ ఎంపీ ప్రణీతషిండేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

సచివాలయానికి 'డబుల్' ఇళ్ల సమస్య

- పలు గ్రామాల్లో ఖాళీ చేయించిన అధికార యంత్రాంగం
- పాలకుర్తిలో నిలువనీడ లేని పేదల డబుల్ ఉద్యమం



డబుల్‌బెడ్‌రూమ్‌లో చేరిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఖాళీ చేయించిన అధికార యంత్రాంగం

దేవరుప్పుల : గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో నిలువనీడ లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూంల ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో చోటుచేసుకున్న జాప్యంపై విసిగిన పేదలు డబుల్ ఉద్యమం చేపట్టిన క్రమంలో సమస్య కాస్త సచివాలయం మెట్లు ఎక్కడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ మంత్రిగా రాణించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు తన ఇమేజ్‌తో నియోజకవర్గంలో సుమారు 4 వేల ఇళ్ల మంజూరు తెప్పించారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల ప్రభుత్వ స్థలాలు లేకుంటే ఇళ్ల స్థలాలను సేకరించి ఎట్టకేలకు సుమారు 2500 ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో వెయ్యికి పైగా లబ్ధిదారులకు పంపిణీ చేసినప్పటికీ మిగతా ఇళ్ల పనులు పూర్తయినప్పటికీ కాంట్రాక్టర్లకు బిల్లులు తదితర సాంకేతిక సమస్యలతో పంపిణీకి సమస్యలు తలెత్తాయి. ఈ తరుణంలోనే ఎన్నికలు సమీపించడంతో లబ్ధిదారుల ఎంపికకు ఎన్నికల కోడ్ రావడంతో కొన్ని గ్రామాల్లో నిలువనీడలేని పేదలు అసంపూర్తి ఇళ్లలో చేరింది విదితమే. ప్రభుత్వ మార్పు జరిగి ఏడు నెలలు గడుస్తున్నా ఎన్నికల కోడ్ పేరిట అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలపై పాలకవర్గం, అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా డబుల్‌బెడ్‌రూమ్‌ల ఇళ్ల పరిస్థితి తయారైంది. దీంతో ఇటీవల ఎన్నికల కోడ్ సడలింపు కాగానే దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం, ధర్మాపురం, కడవెండి గ్రామాల్లో పూర్తయిన ఇళ్లలో చేరారు. ఈ విషయమై మండల అధికారులు ఇళ్లలో చేరిన వారికి కౌన్సిలింగ్ ఇస్తూ త్వరలో గ్రామ సభల ద్వారా అర్హులకు ఇళ్లు అందించేలా చర్యలు చేపడుతామని ఖాళీ చేయించేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నానా తంటాలు పడుతున్నారు. ఈ తతంగం చోటుచేసుకున్న తరుణంలో కడవెండికి చెందిన తాళ్లపెల్లి వెంకన్న, పడమటింటి ఏసుపాదం, భాషిపాక కుమార్, కత్తుల విజయ్ కుమార్, కరుణాకర్ కలిసి సచివాలయంలోని రోడ్లు, భవనాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్‌ఇందిరకు గురువారం డబుల్ బెడ్ రూమ్‌ల సమస్యపై ఫిర్యాదు చేయడం గమనార్హం. ఎట్టకేలకు స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు కామారెడ్డిగూడెం, కడవెండిలో కౌన్సిలింగ్ ఇచ్చి ఇళ్లలో చేరిన పలువురిని ఖాళీ చేయించగా ధర్మాపురంలో మొరాయించడం కొసమెరుపు. ఏదీ ఎమైనా నిలువనీడ లేని పేదలు పాలకుర్తి నియోజకవర్గంలో డబుల్ ఇళ్ల కోసం ఉద్యమ బాట పట్టడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అరితా

తరిగొప్పుల: మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం స్థానిక రైతు వేదిక ఆవరణలో నిర్వహించగా పలు శాఖల అధికారులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. వానాకాలం సీజన్‌లో రైతులకు ఇబ్బంది కలుగకుండా సరిపడా ఎరువుల బస్తాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి డీసీసీబీ డైరెక్టర్‌ను కోరారు. అనంతరం మండల పరిషత్ పాలకవర్గానికి ఇదే చివరి సమావేశం కావడంతో సభ్యులను, తాజా మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు, ఎంపీఓ ఆగా మిస్బా ఆలాం, తాజా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్

చిల్పూరు: కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మండలంలోని రాజవరం సమీపంలోని కేజీబీవీని శుక్రవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మొదట అమ్మా ఆదర్శ పాఠశాలలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది బాలికలు చేరినా గదుల కొరత లేనప్పటికీ సమస్యలు ఇంకా మిగిలి ఉన్నాయన్నారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యంగా ప్రహరీ అవసరమని పనులు మధ్యలోనే ఎందుకు ఆగాయని అక్కడే ఉన్న పీఆర్‌ఏఈ నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఈఓ రాము, డీసీడీఓ గౌసియా, జెడ్పీ సీఈఓ అనీల్‌కుమార్, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ మధుసూదన్, విద్యాశాఖ మండల నోడల్ అధికారి దాసరి గోవర్ధన్, ఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఇన్‌చార్జ్ ఎస్ఓ సోని తదితరులు ఉన్నారు.

ఎవరూ అస్వస్థతకు గురికాలేదు

- జిల్లా సంక్షేమ అధికారి జయంతి

నర్మెట: మల్కపేట అంగన్‌వాడీ కేంద్రం–2లో కోడిగుడ్లు తిని ఎవరూ అస్వస్థతకు గురికాలేదని జిల్లా సంక్షేమ అధికారి జయంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'కుళ్లిన కోడిగుడ్డతిని బాలిక అస్వస్థత శీర్షికన ఈనెల 11న సాక్షిలో ప్రచురితమైన కథనంపై ఆమె స్పందించారు. మల్కపేట గ్రామానికి చెందిన అశోక్ కూతురు శ్రీఆధ్య అంగన్‌వాడీ సెంటర్ –2కు రాదని, ఆమెకు ప్రతి నెలా టీహెచ్‌ఆర్ ద్వారా కోడిగుడ్లు, బాలామృతం ఇస్తారని చెప్పారు. ఈ క్రమంలో మరో 13 మంది పిల్లలకు జూన్ 3న 16 గుడ్లు ఇచ్చామని, ఏ ఒక్కరూ అస్వస్థతకు గురి కాలేదని పేర్కొన్నారు. బాలిక అస్వస్థతకు గురైన విషయమై సోమవారం సీడీపీఓ రమాదేవి, సూపర్‌వైజర్ సుమతి విచారణ చేపట్టినట్లు తెలిపారు. బాలిక శుక్రవారం వాంతులు చేసుకున్న వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా ఫుడ్ పాయిజన్ అయిందని డాక్టర్ తెలిపారన్నది కూడా అవాస్తవమన్నారు. శనివారం స్థానిక ఆర్‌ఎంపీ దగ్గరికి తీసుకెళ్లామని, తిరిగి మూడు రోజుల అనంతరం జనగామ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు విచారణలో తేలిందని వివరించారు. కాగా అంగన్‌వాడీ సెంటర్–1ను సందర్శించగా పగిలిన కోడిగుడ్లు, కాలం చెల్లిన కురుకురేలను గుర్తించి టీచర్ నీరజ, ఆయా లక్ష్మిని మందలించినట్లు వివరించారు.

సాగు భూములకు పట్టాలు ఇప్పించాలి



చిల్పూరు: తాత ముత్తాతల నుంచి దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని శుక్రవారం రాత్రి లింగంపల్లికి చెందిన దళితులు మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామానికి చెందిన 60 మంది దళితులు ఏళ్లుగా వ్యవసాయ భూమిని సాగుచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఇప్పటికీ వారికి వారి పేర పట్టాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యాదగిరి, రవీందర్, రాజయ్య, సంపత్, రాజు, వెంకటాద్రి, స్వామి, బాలరాజు ఉన్నారు.

కడియంను కలిసిన కాంగ్రెస్ నేతలు



జనగామ: కడయంను సత్కరిస్తున్న నాయకులు

జనగామ : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జనగామ మాజీ మునిసిపల్, మార్కెట్ చైర్మన్లు వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, సీనియర్ నాయకులు ఉడుత రవియాదవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కాగా అంతకు ముందు సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి సోదరుడి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని, ఆయనను పరామర్శించారు.

కోడూర్‌లో సమస్యలు పరిష్కరించండి

రఘునాథపల్లి: మండలంలోని కోడూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో గ్రామపెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సమస్యలను విన్నవించారు. గ్రామశివారులోని పెద్దవాగు వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పైపులు వేయించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కోడూర్ నుంచి చీటూర్ వరకు బీటీ రోడ్డు, కోతుల బాధ నుంచి గబ్బెట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి బీటీ రోడ్ల మంజూరుకు ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ జోగు గట్టయ్య, నాయకులు గొరిగ భాస్కర్, మడికంటి కర్ణాకర్, పూజరి మదన్‌మోహన్, చాగంటి అంజయ్య, బండ అనిల్, చాగంటి పరుశరాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న సోమయ్య

జఫర్‌గఢ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సాయంత్రం గాలి, దుమారం, వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలు నష్ట పోయిన రైతుల పొలాలను రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. అనంతరం తమ్మడపల్లి(జి)లో మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎండీ శంషుద్దీన్‌స్ షబానాలకు చెందిన కూరగాయలు తోటలు పూర్తిగా నష్టపోయారని అన్నారు. మండలంలో ఎంత మంది రైతులు పంటలను నష్టపోయారో వ్యవసాయ అధికారులు అంచనాలు వేసి పరిహారం అందేలా చూడాలని సూచించారు. ఆయన వెంట రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, వేల్పుల పెదరాములు, రాపర్తి రజిత, ముక్కెర గంగరాజు, పులిగిల్ల నాగరాజు, రాపర్తి సోమన్న, వేల్పుల చిన్నరాములు, కాట శ్రీను పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి

తరిగొప్పుల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డీసీసీ బ్యాంకు దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక డీసీసీబీ బ్రాంచ్ ఆవరణలో డిపాజిట్ పథకం కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఖాతాదారులకు పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకంలో అత్యధికంగా రూ.5 లక్షల వరకు డిపాజిట్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. నెలవారి, త్రైమాసిక వడ్డీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. డిపాజిట్‌పై 365 రోజులకు అత్యధిక 8.10 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ చుక్క గణేష్, సీఈఓ వెంకటయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



జనగామ రూరల్: విద్యార్థులకు పలకలు అందజేస్తున్న కౌన్సిలర్ రాంచందర్



జఫర్‌గఢ్: విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్ : పట్టణంలోని హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు ఎన్. రాములు ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ గాదెపాక రాంచందర్ పాల్గొని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారికి పలకలు అందజేశారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపించి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఉపాధ్యాయులు వి.శాంత, ఎం.ఆంజనేయులు, అంజిరెడ్డి, జేసింతరాణి, అంజయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మండంలోని కూనూర్ ఎంపీపీఎస్‌లో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె. సురేందర్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ పాల్గొని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఉపాధ్యాయులు సోమయ్య, సురేష్‌రెడ్డి, రామానుజం పాల్గొన్నారు.

రఘునాథపల్లి : పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి లయన్స్ క్లబ్ రఘునాథపల్లి స్టేషన్ కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, ప్లేట్లు, పెన్సిల్స్ అందజేశారు. లయన్స్ క్లబ్ కోశాధికారి ప్రదీప్‌కుమార్, క్లబ్ ప్రతినిధులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, ఎండీ.రహీం, రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైటింగ్ అందంగా మలుచుకోవాలి



జనగామ: విద్యార్థులు చదువుతో పాటు చేతిరాతను అందంగా మలుచుకోవాలని, పరీక్షల సమయంలో అదనపు మార్కులు పొందే విధంగా అలవాటు చేసుకోవాలని 28వ వార్డుకౌన్సిలర్ ఎండి సమ్మద్ అన్నారు. శుక్రవారం ఎస్‌ఆర్ ట్యూషన్ అకాడమీ వేసవి సెలవుల్లో విద్యార్థులకు చేతిరాతపై ఏర్పాటు చేసిన క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ట్యూషన్‌లో చేతిరాతతో పాటు హిందీ, తెలుగు, గణితం, ఆంగ్లంలో బేసిక్ నేర్పించడం జరుగుతుందన్నారు. కాగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన చేతిరాత పోటీల్లో రాష్ట్రస్థాయిల్లో విజేతలుగా నిలిచిన గణేష్, వరుణ్‌కు ఎండీ.సమ్మద్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించి, సత్కరించారు. కార్యక్రమంలో అకడమీ నిర్వాహకులు ఎండి.అన్వర్, స్టేట్ లుసిడా చేతిరాత అధ్యక్షుడు ఎండీ.మీరజ్, అనిత, టీచర్లు జ్యోతి, పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలకుర్తి టౌన్: ఆర్‌ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం రాజీవ్ చౌరస్తాలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల వేణు, బిర్రు సోమేశ్వర్‌లు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలు వివరించగానే పరిష్కారం కోసం హామీ ఇచ్చారని అన్నారు. కలిసిన వారిలో మండల అసోసియేషన్ సభ్యులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, భార్గవ్ రాంబాబు, సోమన్న, రామ్మూర్తి, శ్రీనివాస్, వెంకన్న, పాషా, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి

బచ్చన్నపేట : మిషన్ భగీరథ సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మండలంలోని తమ్మడపల్లిలో సర్వే పనులను శుక్రవారం పరిశీలించిన ఆయన కార్యదర్శి సౌజన్యకు పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్నందున పంచాయతీ బోర్ల ద్వారా అందిస్తున్న నీరు కలుషితం కాకుండా చూడాలని పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్‌పీడీసీఎల్ ఘన్‌పూర్ ఏఈ పులి చంద్రమోహన్ అన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్, సబ్ డివిజన్ కార్యాలయంలో సెక్షన్ల వారీగా విద్యుత్ సిబ్బందితో ఆయా సెక్షన్ల ఏఈలు పెప్‌టాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందించారు. సమన్వయంతో టీమ్‌వర్క్ చేయాలని, భద్రతా అంశాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఫీడర్స్‌లో కలిగే అంతరాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, గాలి దుమారంతో కలిగే ఆటంకాలను త్వరితగతిన పునరుద్ధరించాలని సూచించారు.

హామీల అమలు కోసం పోరాటం చేస్తాం

కొడకండ్ల : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన హామీల అమలుకు పోరాటం చేస్తామని మార్కెట్ చైర్మన్ పేరం రాము అన్నారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాక్షేత్రంలో ముందుండి కాంగ్రెస్ మోసపూరిత నైజాన్ని బట్టబయలు చేస్తామని, గత రెండు రోజులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ మారుతున్నారని సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారాల్సిన దుస్థితి దయాకర్‌రావుకు లేదని ఆయన అన్నారు.

నేడు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా బంద్

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎన్‌పీడీసీఎల్ డీఈ ఎం.హుస్సేన్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘన్‌పూర్ 132/33 కేవీలో 2000 సంవత్సరంలో వేసిన పాత వైర్ల స్థానంలో అధిక సామర్థ్యం ఉన్న నూతన వైర్లను వేయడంతో పాటు 800ఏ బస్ కప్లర్ ఏబీ స్విచ్ స్థానంలో 1200ఏ బస్ కప్లర్ స్విచ్‌ను అమరుస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్, తాటికొండ, ఫత్తేపూర్, శివునిపల్లి, ఇప్పగూడెం, చిల్పూరు, మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల, న మిలిగొండ, తిమ్మంపేట, ఉప్పుగల్లు తదితర సబ్‌స్టేషన్‌ల పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

రక్తదాతకు అభినందనలు



చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన కలకోల రజనీకుమార్ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా సంస్థ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్ అభినందించడంతో పాటు సర్టిఫికెట్ అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి



హెచ్‌ఎం రమేశ్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని శివునిపల్లి జెడ్పీఎస్ఎస్ హెచ్‌ఎం కుసుమ రమేశ్ అన్నారు. పదోన్నతిపై గెజిటెడ్ హెచ్‌ఎంగా వచ్చిన రమేశ్‌ను పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా అందరి సహకారంతో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ బాధ్యులు జొన్నల రాజేశ్వరరావు, యంజాల ప్రభాకర్, ఎండీ.ఖాజామోహినోద్దీన్, సామల ఉపేందర్, పాలకుర్తి సోమశేఖర్, ఎండీ.దస్తగిరి, రావుల ఏడుకొండలురెడ్డి, లకావత్ చిరంజీవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



జఫర్‌గఢ్ : విత్తనాలు వేసి 15 రోజులు అవుతున్నా సరిగా వర్షాలు లేవని మొక్కలు ఎండిపోయే పరిస్థితి ఉందని శుక్రవారం మహిళలు బొడ్రాయికి, వనదేవతలకు నీళ్లు పోసి పూజలు చేశారు. మండంలోని తిమ్మంపేటలో వర్షాలు పడాలని రైతులు ప్రతి ఒక్కరు ఎదురుస్తున్నారని సకాలంలో వర్షం పడాలని మహిళలు పూజలు చేశారు. అలాగే తమ్మడ పల్లి(ఐ)లో మహిళ సంఘాల ఆధ్వర్యంలో వనదేవతలకు నీళ్లు పోసి అమ్మవార్లను వనలు కురవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మహిళలు వెంకటలక్ష్మి, అశ్వినీ, విజయ, ఉపేంద్ర, రజిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.